



# Six notorious 'Housebreaking by night' offenders Arrested and property worth Rs.32, 83,000/- recovered

**(Capital Information)**

**Hyderabad**, Jan 24 : Sleuths of CCS Bhongir and Mothkur PS apprehended six 'House breaking by Night' offenders and recovered property worth Rs. 32,83,000/- (50 tulas gold ornaments, 2.5 kg silver ornaments, two bikes and (09) cell phones) from their possession. As per reliable and technical information, four police teams have put A-1, Bodige Ashok's house under surveillance at Valigonda village foe quite some time.

On 23.01.2023 at around 1800 hours, A-1 was apprehended and subsequently interrogated, he confessed to all the below mentioned offences committed by him along with A-2 to A-6. Later on as per the information given by the A-1, we arrested the A-2 to A-5 at their residences in the village of Peddakaparthi and A-6 at his village Sabbidigudem of Narketpally mandal and they all confessed all the offenses in 34 cases.

The accused A-1 to A-6 are habitual house breaking offenders. A-1 belongs to Valigonda Village and mandal Of yadadri bhongir Dist, A-2 to A-5 are belongs to Paddakaparthi village of Chitiyal mandal, Nalgonda Dist. A-6 is belongs to Sabbididigudem village of Narketpally mandal, Nalgonda, Dist. A-1 to A-3 started HB By Night offences in 2007 and were sent to Judicial remand by Hayatnagar police. After being released they did not change their attitude and continued committing offences.



In 2019 A-1 to A-3 were arrested by Nalgonda Police and sent to Judicial custody again. In 2020 A-4 to A-6 joined A-1 to A-3 and committed HB by Night offences in Mothkur, Athmakur, Valigonda, Addagudur, Ramannapeta, Yadagirigutta, Rajhapata Police Station limits of Rachakonda Commissionerate, and Nalgonda, Mahaboobabad Districts also. In 2022, A-1 and A-2 were arrested by Munugode Police and sent to judicial custody while A-3 to A-6 continued to commit offences in Rachakonda Commissionerate and Nalgonda districts.



A-1 to A-6 are Habitual Housebreaking offenders; they target isolated roadside houses in village outskirts. After consuming liquor, they break into locked houses and commit offences, sometimes in many houses of the same village in night. A-1 to A-3 break locks with iron rod and enter into houses, while A- 4 to A-6 lurks outside the houses.

Property Recovered: 50 tulas gold ornaments, 2.5 kg silver ornaments, (2) bikes and (09) cell phones

Under the direct supervision and leadership of Devender Singh Chauhan IPS, Rachakonda Police Commissioner, under the guidance of K. Narayana Reddy IPS, DCP Bhuvangiri Zone, B. Sribala DCP Crimes, Mrs. Lakshmi Additional Addl. DCP Crimes, N. Uday Reddy ACP Chautuppal, CCS Bhuvangiri Inspectors Mr. S. Saidaiah and S. Devender and their team, Ramannapet Police Circle Inspector CH. Mothiram, Mothkur SI V. Janakiram Reddy, team of IT cell Rachakonda caught the accused and recovered the stolen property. Rachakonda Police Commissioner appreciated all their hard work.

# SIX HELD FOR 34 HOUSE ROBBERIES, JEWELLERY SEIZED

**DC CORRESPONDENT**
HYDERABAD, JAN. 24

Bhongor central crime station (CCS) police and Mothkur police arrested six persons for breaking into 34 houses, and recovered 50 tola of gold ornaments, 2.5 kilograms of silver ornaments and other property worth ₹32,83,000.

Police said they gang would only operate after consuming liquor.

The arrest was made by four special police teams who collected technical information and had kept an eye on the moments of prime accused Bodige Ashok's house in Valigonda.

# Burglars held, booty worth Rs 32L recovered

CITY BUREAU
Hyderabad

The Rachakonda police nabbed a six-member burglary gang involved in 34 cases and recovered gold, silver and bikes, altogether worth Rs.32.8 lakh at Valigonda village. The arrested gang members are B Ashok, G Chandram, N Sathish, B Swamy, B Balakrishna and G Upendar. According to the police, the gang targeted residential colonies in secluded areas and city outskirts.

They first get themselves heavily drunk and then break into locked houses and go on a spree by breaking into several houses on a single night. They share the money which they get from disposing the stolen material. The police formed four special teams who traced the gang with the help of technical information and nabbed them.

# తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- జైలుకెళ్లి వచ్చినా మారని దొంగ బుద్ధి
- ఆరుగురు అరెస్ట్...
- 32,83,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం..



**నవతెలంగాణ-హయత్ నగర్**

తాళం వేసి ఉన్న ఇండ్లను ఎంచుకుని పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లాక కూడా వారి బుద్ధి మారలేదు. రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితులను భువనగిరి జోన్ సీసీఎస్, మోత్కూర్ పోలీసులు కలిసి వారిని అరెస్ట్ చేసినట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో నిందితుల వివరాలు మీడియాకు వెల్లడించారు. వలిగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన బొడిగే అశోక్ అలియాస్ డీఎస్పీ అశోక్, అతని స్వస్థలం లింగరాజుపల్లి, ఆత్మకూర్ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా. అతను పాత నేరస్తుడు. చోరీ కేసులో జైలుకు వెళ్లాడు. జైల్లో ఉన్నన్ని రోజులు కొందరిని స్నేహితులుగా చేసుకుని వారిని సైతం నేరాలకు ఉసిగొల్పి చోరీలకు ఎంచుకునేవాడు. అతనితో పాటుగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన గుండెబోయిన చంద్రం, అదే ప్రాంతానికి చెందిన నూతి సతీష్ అలియాస్ సత్తి అలియాస్ సత్యం, అదే ప్రాంతానికి చెందిన బైరాపోని స్వామి, అతని స్వస్థలం వలిగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా. బాదే బాలక్రిష్ణ, నప్పిడిగూడెం, నార్కెట్ పల్లి మండలం, నల్లగొండ జిల్లాకు చెందిన గందసిగి ఉపేందర్, బొడిగే అశోక్, చంద్రం, నూతి సతీష్‌లు దొంగతనాల కేసులో హయత్‌నగర్ పోలీసులు 2007లో అరెస్ట్ చేసి జైలుకు పంపారు. విడుదలయ్యాక కూడా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. మళ్లీ ఆ ముగ్గురిని చోరీ కేసులో నల్గొండ పోలీసులు అరెస్ట్ చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మోత్కూర్, ఆత్మకూర్, వలిగొండ, అడ్డగుడూరు, రామన్నపేట, యాదగిరిగుట్ట, రాజాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలతో పాటుగా నల్గొండ, మహబూబాబాద్ జిల్లాల్లో కూడా 2020లో పైన తెలిపిన నిందితులు నేరాలకు పాల్పడ్డారు. అశోక్, చంద్రలు 2022లో మునుగోడు పోలీసుస్టేషన్ పరిధిలో జైలుకు వెళ్లారు. మొత్తం వీరంతా కలిసి 34కేసులకు సంబంధించి రూ.32లక్షలు విలువ గల విలువైన వస్తువులను వారినుంచి స్వాధీనం చేసుకున్నారు. ఆయన వెంట భువనగిరి డీసీపీ నారాయణరెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్ రెడ్డి, భువనగిరి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు సైదయ్య, దేవేందర్, చందు, శ్యామ్‌లు ఉన్నారు.

# చోరీలకి పాల్పడుతున్న ముఠా అరెస్టు.. రూ. 32 లక్షల సొత్తు స్వాధీనం

మన్సూరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: రాత్రిపూట ఇళ్లల్లో దొంగతనాలు చేస్తున్న ఓ ముఠాను భువనగిరి సిసిఎస్, మోత్కూర్ పోలీసులు సంయుక్తంగా అరెస్టుచేసి వారివద్దనుండి సుమారు రూ. 32 లక్షల 83 వేల విలువచేసే సొత్తును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టుచేశారు. రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఎల్‌బినగర్ సిపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. యాద్రాద్రి భువనగిరి జిల్లా వలిగొండకు చెందిన బోడిగె అశోక్ (36) గతంలో ఇళ్లలో దొంగతనాలు చేస్తూ పలుమార్లు పోలీసులకు చిక్కి జైలు జీవితం గడిపి బయటకు వచ్చిన తర్వాత సైతం నల్గొండ జిల్ల పెద్దకాపర్తి కి చెందిన గుండెబోయిన చంద్రం, నూతి సతీష్, భైరవోని స్వామి, బాదె బాలకృష్ణ, గందసిరి ఉపేంద్రలతో కలిసి ఓ ముఠా గా తయారై రాత్రిపూట తాళాలు వేసిన ఇళ్లను గమనించి దొంగతనాలకు పాల్పడుతున్నారు.ఈ క్రమంలో భువనగిరి సిసిఎస్ పోలీసులతో పాటు మోత్కూర్ పోలీసులు అశోక్‌గౌడ్ ఇంటివద్ద కొన్ని రోజుల నుండి నిఘా ఉంచి అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ గ్యాంగ్ సభ్యుల వివరాలను వెల్లడించగా పెద్దకాపర్తిలో ఉంటున్న చంద్రంతో పాటు సతీష్, స్వామి, బాలకృష్ణ, ఉపేందర్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా రాచకొండ కమీషనరేట్ పరిధిలో మోత్కూర్, అడ్డగూడూరు, ఆత్మకూర్, వలిగొండ, రామన్నపేట, యాదగిరిగుట్ట. రాజపేట పోలీస్‌స్టేషన్‌లతో పాటు నకిరేకల్, తొర్రూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 34 కేసులు వీరిపై నమోదు అయ్యాయి. నిందితులను అందరిని అరెస్టుచేసి వారిని రిమాండ్‌కు తరలించారు.అదేవిదంగా వారి వద్ద నుండి రూ. 32లక్షల 83 వేల విలువ చేసే 50 తులాల బంగారు ఆభరణాలు, 2.5 కేజీల వెండి వస్తువులు, 2 బైక్‌లతో పాటు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులగా త్వరితంగా పట్టుకున్న పోలీసులను సిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి డిసిపి నారాయణరెడ్డి, డిసిపి క్రైమ్స్ శ్రీబాల, అడిషనల్ డిసిపి లక్ష్మీ, చౌటుప్పల్ ఏసిపి ఉదయ్‌రెడ్డి, సిసిఎస్ భువనగిరి ఇన్‌స్పెక్టర్లు సైదయ్య, దేవేందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న సిపి చౌహాన్

# పగలు గమనిస్తారు.. రాత్రుళ్లు దోచేస్తారు

## ఆరుగురు నిందితులు.. 34 చోట్ల చోరీలు

ఈనాడు- హైదరాబాద్: రాత్రి పూట ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముఠా రాచకొండ సీసీఎస్ పోలీసులకు చిక్కింది. పగలు టైల్స్ పనిచేస్తూ.. తాళాలు వేసిన ఇళ్లను గమనించి రాత్రి కాగానే దోపిడీ చేస్తున్నారు. కేవలం నగదు, బంగారం, వెండి మాత్రమే చోరీ చేసే ఈ ముఠాలోని ఆరుగురిని మూడేళ్ల వ్యవధిలో 34 చోట్ల దోపిడీలు చేశారు. సెల్‌ఫోన్లు కూడా వినియోగించని ఈ ముఠాను భువనగిరి సీసీఎస్, మోత్కూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూ.32.83 లక్షల విలువైన సొత్తు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. డీసీపీలు శ్రీబాల, సన్‌ప్రీత్‌సింగ్, నారాయణరెడ్డి, మురళీధర్‌తో కలిసి కమిషనర్ డీఎస్ చౌహాన్ మంగళవారం ఎల్బీ నగర్‌లో కేసు వివరాలను వెల్లడించారు.

**ఉద్యోగి ఇంట్లో చోరీతో అనుమానం..** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండకు చెందిన బొడిగె అశోక్(36), నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెదకాపర్తికి చెందిన గుండెబోయిన చంద్రం(29), నూతి సతీశ్(38) 2007 నుంచి రాత్రిపూట ఇళ్లల్లో చోరీలు చేస్తున్నారు. ఒకసారి హయత్‌నగర్ పోలీసులు జైలుకు పంపించారు. 2019లో నల్గొండ పోలీసులు అరెస్టు చేశారు. బయటికొచ్చాక వీరికి పెదకాపర్తికి చెందిన భైరవోని స్వామి(35), బడే బాలకృష్ణ(35), గండసారి ఉపేందర్(32) తోడయ్యారు. పగలు ఇళ్లల్లో టైల్స్ పనిచేస్తున్నట్లు నటిస్తారు. దూరంగా తాళాలు వేసిన ఇళ్లను గమనిస్తారు. రాత్రి కాగానే మద్యం తాగి చోరీలకు బయలుదేరతారు. ఇటీవల ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. నేరం జరిగిన తీరు ఆధారంగా భువనగిరి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, సైదయ్య బృందం అశోక్ మీద నిఘా పెట్టారు. అతణ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా డొంకంతా కదిలింది. ఒక్కో నిందితుణ్ని అదుపులోకి తీసుకున్నారు.



స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న సీపీ

# ఆరుగురు దొంగల అరెస్ట్

- రూ.32.83లక్షల సొత్తు రికవరీ



రికవరీ చేసిన సొత్తును పరిశీలిస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

**మోత్కూరు:** ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు దొంగలను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.32.83లక్షలు విలువైన సొత్తును రికవరీ చేసుకున్నారు. మంగళవారం రామన్నపేట సీఐ మోతీరామ్, మోత్కూరు ఎస్ఐ వి. జానకిరాంరెడ్డి విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండకు చెందిన బొడిగె అశోక్‌తో పాటు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గుండెబోయిన చంద్రం, నూకి సతీష్, భైరపోని స్వామి, బేడె బాలకృష్ణ, నార్కట్‌పల్లి మండలం నప్పిడిగూడెం గ్రామానికి చెందిన గంధసిరి ఉపేందర్ తాళం వేసిన ఇళ్లు, గ్రామశివారుల్లో ఉండే ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. వీరిపై పలు పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. దీంతో రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ పర్యవేక్షణలో భువనగిరి డీసీపీ కె. నారాయణరెడ్డి, భువనగిరి క్రైం డీసీపీ బి. శ్రీబాల, అడిషనల్ డీసీపీ లక్ష్మి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఏసీపీ ఎస్. ఉదయ్‌రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. సైదయ్య, దేవేందర్ బృందం కొంతకాలంగా బొడిగె అశోక్ ఇంటి వద్ద నిఘా పెట్టి ఈ నెల 23న అతడిని పట్టుకుని విచారించగా చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. అశోక్ ఇచ్చిన సమాచారం మేరకు మిగతా ఐదుగురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.32.83లక్షల విలువైన 50 తులాల బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి ఆభరణాలు, 2 బైక్‌లు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై మోత్కూరు పోలీస్ స్టేషన్‌లో 9, అడ్డగూడూరులో 2, ఆత్మకూరు(ఎం)లో 7, వలిగొండలో 2, రామన్నపేటలో 4, యాదగిరిగుట్టలో 3, రాజపేటలో 3, నకిరేకల్‌లో 3, తొర్రూరులో 1, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ మేరకు నేరస్తులను అరెస్టు చేసి నల్లగొండ జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీఐ, ఎస్ఐ తెలిపారు.

# ఘరానా దొంగల ముఠా అరెస్ట్

- రూ. 32.83 లక్షల సొత్తు స్వాధీనం
- 34 కేసులను ఛేదించిన భువనగిరి జోన్ పోలీసులు

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): రాత్రి వేళల్లో తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగల ముఠాను సీసీఎస్ భువనగిరి, మోత్కూరు పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠా నుంచి రూ. 32.83 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండకు చెందిన బొడ్డె అశోక్ అలియాస్ డీఎస్పీ అశోక్ వృత్తిరీత్యా డ్రైవర్. ఇతడితో భైరవోని స్వామి, చిట్యాలకు చెందిన గుండెబోయిన చంద్రమ్, నూతి సతీశ్, బడే బాలకృష్ణ, నార్కెట్పల్లికి చెందిన గండసిరి ఉపేందర్‌లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. గ్రామాల్లో తాళాలు వేసిన ఇండ్లను దొంగతనానికి ఎంచుకొని, మద్యం తాగి దొంగతనానికి వెళ్తారు. ప్రధాన నిందితులు దొంగతనం చేస్తుండగా, ముఠాలోని మిగతావారు ఇంటి బయట ఉండి కాపలా కాస్తారు. ఈ ముఠాలోని సభ్యులు పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చారు. 2007 నుంచి దొంగతనాలు చేస్తున్నారు. ఒకరు జైలుకు వెళ్లినా బయట ఉన్న వాళ్లు దొంగతనాలు చేస్తారు. 2022లో ప్రధాన నిందితులను మునుగోడు పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత తమ ముఠాతో కలిసి రాచకొండ, నల్గొండ జిల్లాలో దొంగతనాలు చేశారు. విచారణలో మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూర్, వలిగొండ, రామన్నపేట్, యాదగిరి గుట్ట, రాజాపేట, నకిరేకల్, తొర్రూర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 34 దొంగతనాలు చేసినట్టు ముఠా సభ్యులు ఒప్పుకున్నారు. ఈ ముఠాను అరెస్ట్ చేసి 50 తులాల బంగారం, 2.5 కిలోల వెండి, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో భువనగిరి డీసీపీ నారాయణరెడ్డి, క్రైమ్స్ డీసీపీ శ్రీబాల, అదనపు డీసీపీ లక్ష్మి పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీపీ డీఎస్ చౌహాన్